| విషయము. | | పుట. |
|---|---|---|
| గోపబాలునిచరిత్రము | ... | 88 |
| హనుమంతుఁడు రాజులకుఁ బ్రత్యక్షంబై గోపబాలునికథఁ జెప్పుట | | 98 |
| సత్యమహారాజుకథ | ... | 101 |
| శివపూజావిధానము | ... | 110 |
| వసంతఋతువర్ణనము | ... | 119 |
| చిత్రరథుం డనుగంధర్వరాజు ధర్మగుప్తునకుఁ దనకూఁతు నిచ్చి వివాహం బొనర్చుట | ... | 122 |
| ధర్మగుప్తమహారాజు తనశత్రువైన దుర్మర్షణుని వధించి తనరాజ్యంబు మరలఁ గైకొనుట | ... | 125 |

## తృతీయాశ్వాసము

| | | |
|---|---|---|
| సోమవారవ్రతప్రభావము | ... | 130 |
| చిత్రవర్మమహారాజుచరిత్రము | ... | 131 |
| చిత్రవర్మ సీమంతినికి వివాహం బొనర్చుట | ... | 138 |
| సీమంతినీపునర్వివాహఘట్టము | ... | 163 |
| సుమేధ సోమవంతులచరిత్రము | ... | 172 |
| ఆశ్వాసాంతము | ... | 194 |

## చతుర్థాశ్వాసము

| | | |
|---|---|---|
| మందరుం డను బ్రాహ్మణునిచరిత్ర | ... | 196 |
| ఋషభయోగి మందరుం డనుబ్రాహ్మణుగృహంబునకు వచ్చుట | | ,, |
| వజ్రబాహుండు తనజ్యేష్ఠభార్య యైనసుమతిని పుత్త్రసహితంబుగా నరణ్యంబున కనుచుట | ... | 199 |
| సుమతి దైవవశంబునఁ బద్మాకరుం డనువైశ్యునిపట్టణంబుఁ జేరి యతనిచే మన్ననలఁ బొందుట | ... | 200 |
| మృతుం డైనకుమారునిం జూచి సుమతి విలపించుట | ... | 202 |

విషయము. పుట.

ఋషభయోగి సుమతికిఁ దత్వోపదేశంబు చేయుట ... 203
ఋషభయోగీశ్వరుండు మృతుండైన రాజకుమారుని బ్రదికించుట 208
ఋషభయోగీశ్వరుఁడు భద్రాయువునకు నష్టాదశపురాణరహస్యంబు
లుపదేశించుట ... 212
ఋషభయోగి భద్రాయువునకు శివకవచం బుపదేశంబు చేయుట 217
వజ్రబాహుని మగధదేశపురాజు జయించుట ... 224
భద్రాయువు మాగధుని జయించి తనతండ్రికి మరల రాజ్యము నిచ్చుట 226
సూర్యాస్తమయవర్ణనము ... 233
ఋషభయోగీశ్వరుండు చంద్రాంగదునియొద్దకిఁ జని భద్రాయువునకుఁ
గూఁతునిచ్చి వివాహంబు సేయుమని యుపదేశించుట 235
చంద్రాంగదమహారాజు భద్రాయువును శుభలేఖ వ్రాసి పిలిపించుట 238
భద్రాయువు వివాహార్థమై నిషధపురమునకు వచ్చుట ... 239
భద్రాయువునకు వివాహం బొనర్చుట ... 240
చంద్రాంగదమహారాజు వజ్రబాహునకు భద్రాయుసుమతులవృత్తాంతం
బెఱింగించి మరల నొప్పగించుట ... 243
భద్రాయువునకుఁ బట్టముగట్టుట ... 251
వసంతఋతువర్ణనము ... 256
భద్రాయువు భార్యతోఁగూడి వనవిహారంబు సల్పుట ... ,,
కృత్రిమదంపతీకథనము ... 259
భద్రాయువునకు శ్రీసాంబమూర్తి ప్రత్యక్షం బగుట ... 264
ఆశ్వాసాంతము ... 271

## పంచమాశ్వాసము

విభూతిమహాత్వము-వామదేవోపాఖ్యానము ... 273
వామదేవభక్షణాసక్తిచే బ్రహ్మరాక్షసుండు చనుదెంచుట ... 274
వామదేవమహామునియొక్క దేహస్పర్శనముచే బ్రహ్మరక్షస్సు తనరాక్షస
భావము వదలి పూర్వజన్మజ్ఞానముచే స్తుతియించుట... 275

| విషయము. | పుట. |
| --- | --- |
| వామదేవుండు బ్రహ్మరాక్షసునకు భస్మప్రభావంబు దెలుపుట | 278 |
| వామదేవమహాముని పాపవిముక్తుం డగు బ్రహ్మరాక్షసునకు నిదర్శన రూపంబున భస్మధారణవిక్రమం బెఱింగించుట ... | 281 |
| సాంబమూర్తి సనత్కుమారునకు భస్మప్రభావం బెఱింగించుట | 283 |
| సూతుండు శౌనకాదిఋషులకు భక్తిశ్రద్ధాస్వరూపంబుల నిదర్శనరూపంబుగా నెఱింగించుట ... | 287 |
| చండకుండను శబరోపాఖ్యానము ... | 289 |
| ఉమామహేశ్వరవ్రతమునందు శారదోపాఖ్యానము ... | 295 |
| శారద దీర్ఘసుమంగలి యగుట ... | 296 |
| ఉమామహేశ్వరవ్రతక్రమము దెలుపుట ... | 298 |
| శారదయొక్క పూర్వజన్మవృత్తాంతము దెలుపుట ... | 302 |
| రుద్రాక్షమహాత్వము ... | 312 |
| పరాశరుండు భద్రసేనుసభకు వచ్చుట ... | 315 |
| పరాశరుండు సుధర్మతారకులవృత్తాంతంబు దెలిపెడు కథ ... | 316 |
| కుక్కుటకథనము ... | 317 |
| వేశ్యావైశ్యసంవాదము ... | 318 |
| మనోరంజనికి సాంబమూర్తి ప్రత్యక్షం బగుట ... | 323 |
| పరాశరుండు భద్రసేనమహారాజునకు రుద్రాధ్యాయప్రభావం బెఱింగించుట ... | 326 |
| యముండు బ్రహ్మసభకుం బోవుట ... | 327 |
| భద్రసేనుసభకు నారదమహాముని వచ్చుట ... | 331 |
| వీరభద్రయమవివాదము ... | 332 |
| పురాణశ్రవణమాహాత్మ్యము ... | 334 |
| విదురవంశోపాఖ్యానము ... | 338 |

ఆ. కేవలముగ మాఘకృష్ణచతుర్దశి
శివున కాగమాభిషేకములును
బిల్వపూజనములు ప్రియమున నొనరించి
జాగరూకవృత్తిసలుపవలయు. 6

క. కమలభవాదిసుపర్వులు
శమదమసంపన్ను లైనసంయమివరులున్
విమలాభిషేకపూజా
క్రమముల శివరాత్రి వ్రతము గడుపుదు రెలమిన్. 7

వ. ఈయర్థంబునకు నొక్కపుణ్యం బయినయితిహాసంబు గలదు దానం జేసి మీమనంబులకు నిశ్చలజ్ఞానం బుదయించు నది యును బ్రకృష్టకలుషభంగంబులు బ్రహృష్టసుజనాంతరం గంబును నై యుండు దానిం జెప్పెద నాకర్ణింపుం డని సూతుం డమ్మునీంద్రులకు నిట్లని చెప్పందొడంగె. 8

## మిత్రసహోపాఖ్యానము.

శా. శ్రీకల్యాణపరంపరాలయము రాజీవాప్తవంశోద్భవా
నేకక్షత్రియపాలితంబు నృపభూయిష్ఠంబు విద్వద్వరా
నీకాభేద్యము విశ్వకర్మకృతమౌనీంద్రప్రజాపూర్ణమై
సాకేతం బనురాజధాని వెలయుఁ సర్వంసహామండలిన్. 9

క. ఆపురమున కధిపతియై
దీపించు కకుత్స్థవంశతిలకుఁడు విగళ
త్పాపుఁడు మిత్రసహుం డను
భూపశ్రేష్ఠుఁడు మహేంద్రభోగము వెలయన్. 10

శా. వాపీకూపతటాకసేతువనదేవాగారనిర్మాణదీ
క్షాపారీణుఁ డనేకయాగకరణశ్లాఘ్యుండు వీరాహితా

నంత నాభూకాంతుండు ద్వాదశాబ్దంబులు నిండిన రాక్షస
భావంబుఁ బరిత్యజించి క్రమ్మర మానుషత్వంబు వహించి
నిజపురంబునకు వచ్చి గురుజనానుజ్ఞాతుండై రాజ్యంబు
సేయుచుండె నాసమయంబున. 24

క. సురతేచ్ఛ నవ్విభుఁడు నిజ
తరుణిఁ గోరఁ బనుప నది యుదగ్రం బగు భూ
సురవనితాశాపస్థితి
నెఱిఁగి నివారింప నుండె నింతులగోష్ఠిన్. 25

ఆ. అట్టు లగుటఁ జేసి యారాజు ననుమతి
శిష్టుఁడైన యవ్వసిష్ఠమౌని
యతనిధర్మపత్నియం దశ్మకుండను
సుతుని గలుగఁ జేసె శుభములలర. 26

శా. ఆభీలద్విజభామినీప్రకటశాపాప్తి న్సతి న్బాసి తా
"కో భోగో రమణీం వినా" యనెడుపల్కూహించి నిస్సంగుఁడై
యాభూమీశుఁ డనన్యభుక్తమగు రాజ్యంబు న్విసర్జించి పౌ
ర్యాభ్యాసత్వము జెంది భూమిదిరుగన్ యాదృచ్ఛకుండై
చనెన్. 27

మ. సకలోర్వీతలనాయకుండు ధరణీసంచారముం జేయుచోఁ
బ్రకటాభీలకరాళదంష్ట్రలును దుర్గంధాంగదుష్కేశముల్
వికటభ్రూకుటిఫాలముం దనరఁగా వెన్వెంట నేతెంచు కౌ
శికదుస్తారక నొక్క భీకరపిశాచిం గాంచె మార్గంబునన్. 28

ఆ. అట్టి దుష్పిశాచ మారాజు చేసిన
బ్రహ్మహత్య యనెడు పాతకంబు

ఘోరదారిద్ర్యాంధకారంబు లెడఁబాపి
భాసురైశ్వర్యసంపన్నుఁ జేసె
తే. సత్ప్రియాభాసురాంగన సపుడు తనయ
సంయుతంబుగ రప్పించి జననిమాడ్కిఁ
దనదు శుద్ధాంతమునయుంచి దయ దలిర్ప
నిజవధూయుక్తుఁడగుచు మన్నించుచుండె. 332

క. ఆరాజదంపతుల తన
కూరిమి రంజిల్లఁగాను గోడలుఁ గొడుకుం
గా రహిఁ భావింపుచు నతి
గౌరాబము చేయుచుండె గాంభీర్యమతిన్. 333

వ. ఇవ్విధంబున. 334

మ. జనకుం జంపినవైరము స్మరలఁగా సాధించి దుర్మర్షణుం
జనితామర్షణుఁ బోరిలోఁదునిమిరాజ్యంబే లెఁదాఁగ్రమ్మరన్
జనసంస్తుత్యుఁడు ధర్మగుప్తుఁడు శివాచారంబు దీపింప న
జ్జనాథాగ్రణిసాటిగాఁగలరెభూచక్రంబులోఁ బార్థివుల్.

క. దశవర్షసహస్రంబులు
పశుపతిపూజావినోదపారీణుం డై
భృశతరసామ్రాజ్య శ్రీ
వశుఁ డయి నిష్కంటకముగ వసుమతి నేలెన్. 336

వ. ఇట్లు ధర్మగుప్తుండు జన్మాంతరకృతం బయినప్రదోషశివ పూజావమానదోషంబున బాల్యకాలమునఁ దాదృశం బగుదైన్యం బనుభవించి క్రమ్మఱ మహేశ్వరారాధనతత్పరుండయి తత్సుకృతమున నిజభార్య యైనగంధర్వకన్యక తోడం గూడి పితృపైతామహం బయినరాజ్యమున నఖండ

యంబికాదేవి ప్రత్యక్ష మయ్యె నపుడు. 122

ఆసమయంబునందుఁ దగ నంధకుఁడైనమహామునీంద్రుఁడున్
భూసురకాంతయు న్భుజగభూషణుసాధ్వికిసాఁగిమ్రొక్కి పా
ద్యాసనసంవిధానముల నర్చితగా నొనరించిన న్మహో
ల్లాసముతో భవానియును లాలితభాషల వారి కిట్లనెన్. 123

మీభక్తిశ్రద్ధలకును
మీభాస్వద్వ్రతమునకును మెచ్చితి భవదీ
యాభీష్టార్థ మొసంగెద
నో భూసురవర్య వేఁడు ముత్సాహమునన్. 124

అని యానతిచ్చిన యమ్మహాదేవికిఁ బ్రణమిల్లి ధ్రువమహా
మునీంద్రుం డి ట్లనియె. 125

దైవాధిష్ఠితకర్మయోగమున జాత్యంధుండ నై యుండ నో
దేవీ నిష్పతి నైన యీవనిత భక్తిశ్రద్ధఁ బూజింప నేఁ
జూవే దీర్ఘసుమంగలీ భవ యటంచున్ స్వస్తిగాఁ బల్కితి
న్నా వాక్యంబు యథార్థమౌనటుల నానందాప్తిఁగావింపవే.

పతితోడుతఁ జిరకాలము
నతిమైత్రి మెలంగునట్లు నాపిమ్మట స
త్సుతు నొకనిఁ బడయునట్లుగ
నతివకు వర మిమ్ము మది మహోదర మొదవన్. 127

అని ప్రార్థించిన విప్రుని
వినయోక్తుల కలరి శైలవిభుకన్యక నె
మ్మనమున దయ దళుకొత్తఁగ
వనిత స్వీక్షించి పలికె వాక్యప్రౌఢిన్. 128

